క్లుప్తంగా

రంజాన్ ఏర్పాట్ల పరిశీలన



నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఈద్గా మసీదులో రంజాన్ ఏర్పాట్లను నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రంజాన్ రోజున ప్రార్థనలకు వచ్చే వారికి ఇబ్బందుల్లేకుండా కార్పెట్లు, తాగునీరు, షామియానాలు, ఫ్యాన్లు, తదితరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ జయలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత రంగ, ఏపీ ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

నగరంలోని 43వ డివిజన్ డైకస్‌రోడ్డులోని హల్తాలీం మసీదులో ప్రత్యేక ప్రార్థనలను ఎమ్మెల్యే నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌ఎం ఇన్ఫో సెంటర్ ఏర్పాటు



నెల్లూరు (టౌన్): తెలుగు విద్యార్థులకు తమ సేవలను నేరుగా అందించాలనే లక్ష్యంతో నగరంలో ఎస్సార్‌ఎం ఎడ్యుకేషనల్ ఇన్ఫో సెంటర్‌ను ప్రారంభించామని ఎస్సార్‌ఎం గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్ అడ్మిషన్స్ డైరెక్టర్ మనోజ్ మాధవన్ కుట్టి పేర్కొన్నారు. సరస్వతీనగర్‌లోని ఇన్ఫో సెంటర్‌లో బ్రోచర్లను శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. బీటెక్, లా, హోటల్ మేనేజ్‌మెంట్, ఆర్ట్స్ అండ్ సైన్స్ లాంటి వివిధ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో వస్తున్నారని చెప్పారు. సరైన మార్గం ఎంచుకోలేని స్థితిలో దళారుల చేతిలో మోసపోతుండటాన్ని గమనించి ఇన్ఫో సెంటర్ ద్వారా సేవలను అందించేందుకు నిర్ణయించామని పేర్కొన్నారు. సంస్థ ఏపీ హెడ్ రమేష్‌బాబు, సంస్థ అడ్మిషన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఫైజల్, సౌత్ జోన్ సీనియర్ మేనేజర్ శరత్‌శేఖర్, ఇన్ఫో సెంటర్ సెంట్రల్ హెడ్ అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన రామ్‌కుమార్‌రెడ్డి



నెల్లూరు(సెంట్రల్): ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డిని నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

దంపతుల ముసుగులో నేరాలు

నెల్లూరు(క్రైమ్): దంపతుల ముసుగులో నేరాలకు పాల్పడుతున్న ఇద్దర్ని సంతపేట పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సారాయి అంగడి సెంటర్‌కు చెందిన రాజశేఖర్‌రెడ్డి, హిమబిందు సహజీవనం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఎలాగైనా డబ్బులు సంపాదించాలని వారు నిర్ణయించుకున్నారు. బంగారు షాపులను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడసాగారు. పణతులవారివీధి, కాపువీధుల్లోని రెండు షాపుల్లో ఉంగరాలు, కమ్మలు, వెండి పట్టీలను కొనుగోలు చేస్తున్నట్లు నటించి వ్యాపారుల దృష్టి మరల్చి వీరు చోరీ చేశారు. వ్యాపారుల ఫిర్యాదు మేరకు సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. చోరీలు జరిగిన దుకాణాల్లోని సీసీ ఫుటేజీలను ఇన్‌స్పెక్టర్ కల్యాణ్ రాజు ఆధ్వర్యంలో ఎస్సై వేణుగోపాల్ తన సిబ్బందితో కలిసి పరిశీలించి దాని ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆజాద్ సెంటర్ వద్ద నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి 13.580 గ్రాముల బంగారం ఉంగారం, కమ్మలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా, రిమాండ్ విధించారని ఎస్సై తెలిపారు.

'నా హృదయ తరంగాలు' పుస్తకావిష్కరణ

నెల్లూరు(బృందావనం): సమాజాన్ని చైతన్య పర్చేది సాహిత్యమని వైద్యురాలు సోమిరెడ్డి జయప్రద పేర్కొన్నారు. రచయిత్రి అరుణ కుమారి రాసిన నా హృదయ తరంగాలు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని పురమందిర ప్రాంగణంలోని వర్థమాన సమాజ మందిరంలో జిల్లా రచయితల సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఒంగోలు జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సంఘ అధ్యక్షుడు జయప్రకాష్, రత్నప్రసాద్, సూర్యప్రకాష్, శ్రీమన్నారాయణ, శశికళ, నజ్మా, భారతి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు అనుసరణీయం



జెడ్పీ కార్యాలయంలో..



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అనిల్‌కుమార్



ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో..

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలు అనుసరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని 51వ డివిజన్ కపాడిపాళెంలో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే శుక్రవారం నివాళులర్పించారు. కార్పొరేటర్లు సాహిత్య, రవిచంద్ర, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

• ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్టేడియం మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు భారతి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ చిరంజీవి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. జెడ్పీ ఏఓలు వాసుదేవరావు, శైలజ, ఆష్రఫ్, విజయరాణి, ప్రభావతి, వసంత, పెంచలయ్య, రమేష్‌బాబు, భీమిరెడ్డి, మాబాషా పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మేయర్ స్రవంతి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయం, వీఆర్సీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆ పార్టీ నేతలు నిర్వహించారు. నేతలు ఆంజనేయరెడ్డి, సురేంద్రరెడ్డి, రాజేశ్వరి, వాసు, శ్రీనివాసులు, మధు, అశోక్‌నాయుడు, గిరికుమార్‌గౌడ్, ఫణిరాజు, తదితరులు పాల్గొన్నారు.

• రాజేంద్రనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నేత యశ్వంత్‌సింగ్, నేతలు శ్రీనివాసులు, కార్తీక్, సాయికుమార్, నవీన్, మణి, కమలేశ్, బబ్లూ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(అర్బన్): అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెంచలరావు పేర్కొన్నారు. దర్గామిట్టలోని ఎన్జీఓ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, నేతలు వెంకటేశ్వర్లు, ఆంజనేయవర్మ, రామకృష్ణ, కరుణమ్మ, పెంచలయ్య, గిరిధర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

• నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ రమేష్‌బాబు, డాక్టర్లు కళారాణి, సుబ్రహ్మణ్యం, మస్తాన్‌బాషా, ఆస్పత్రి ఏడీ ఏడుకొండలు, ప్రజాసంఘాల నేతలు సందానీబాషా, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

• డైకస్ రోడ్డులోని రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రసూల్, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, గౌరవాధ్యక్షుడు జయప్రకాష్, కార్పొరేటర్ సత్తార్, ఎస్సీ, ఎస్టీ, బీసీ యునైటెడ్ ఫోరమ్ అధ్యక్షుడు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

• మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ సెక్రటరీ మస్తానయ్య, మాజీ ఎమ్మెల్సీ సభ్యుడు రాజేంద్రప్రసాద్, స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపల్ గుర్నాథరావు పాల్గొన్నారు.

నెల్లూరు(సెంట్రల్): వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి నివాళులర్పించారు.

• పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జేడీ మహేశ్వరుడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

నెల్లూరు(లీగల్): అణగారిన వర్గాలకు ఆశాదీపం అంబేడ్కర్ అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అడ్వొకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అదనపు జిల్లా జడ్జిలు సత్యవాణి, మాధురి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, కోటయ్య, పద్మాకర్, రామకృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(క్రైమ్): ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈడీ ఆదామ్ సాహెబ్, జిల్లా ప్రజా రవాణాధికారి శేషయ్య, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ చిరంజీవిరావు, పర్సనల్ ఆఫీసర్ రమణ, నెల్లూరు – 1, 2వ డిపోల మేనేజర్లు మురళీకృష్ణ, శివకేశవయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

• ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో నగర ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్, నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

• సంతపేట పోలీస్‌స్టేషన్లో అంబేడ్కర్ చిత్రపటానికి ఇన్‌స్పెక్టర్ కల్యాణ్‌రాజు, తదితరులు నివాళులర్పించారు.

• వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఏఎస్పీ హిమవతి నివాళులర్పించారు.

నెల్లూరు (వేదాయపాళెం): వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, మేయర్ స్రవంతి, సీపీఎం నగర కార్యదర్శి రమేష్, వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ వెంకటయ్య, తదితరులు నివాళులర్పించారు.

• యానాదుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పెంచలయ్య, జిల్లా అధ్యక్షుడు సతీష్‌చంద్ర, మహిళాధ్యక్షురాలు ఉషా, గిరిజన ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సుబ్బారావు, కేశవరామ్ నివాళులర్పించారు.

• అంబేడ్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్, నేతలు వెంకటకృష్ణయ్య, రమణయ్యగౌడ్, బీసీ నేతలు సాయి, రఘురామ్, కృష్ణయ్య నివాళులర్పించారు.

• వడ్డెర వృత్తిదారుల సంఘ రాష్ట్ర కన్వీనర్ దయాకర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రజక వృత్తిదారుల సంఘ జిల్లా కార్యదర్శి అంకయ్య, అధ్యక్షులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

• మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నేత పెంచలయ్య మాదిగ నివాళులర్పించారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నేతలు రమణయ్య, ప్రసాద్, శేషయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

• చిల్డ్రన్స్ పార్కులోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాసులు, నేతలు మల్లప్ప, నారాయణ, సంపూర్ణమ్మ, కిషోర్, రామ్మూర్తి, ప్రసాద్, శేషు, తదితరులు పాల్గొన్నారు.

• అయ్యప్పగుడి సమీపంలోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శంకరయ్య, పెంచలయ్య, చంద్ర, మోహన్, పెద్దిరాజు, అంజి, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

• ఆటోనగర్‌లోని ఏపీ మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కామేశ్వరి, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు రవీంద్రబాబు, దిశ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర నేత రోజారాణి, గోవిందస్వామి, గౌస్‌బాషా, బాబు ప్రసాద్, బాషా, శేషయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

• అంబేడ్కర్ విగ్రహానికి గ్రామ, వార్డు సచివాలయ, ప్రభుత్వోద్యోగుల సంఘ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు బషీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మానాయుడు, అసోసియేట్ ప్రెసిడెంట్ బాబూరావు, నిర్వహణ అధ్యక్షులు స్నేహలత, నిర్వహణ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని విద్యుత్ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్‌ఈ వెంకటసుబ్బయ్య నివాళులర్పించారు. వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

• వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి డీసీసీ ఉపాధ్యక్షుడు బాలసుధాకర్ నివాళులర్పించారు. కాంగ్రెస్ నేతలు ఫయాజ్, అనిల్, పవన్‌కుమార్, రాజేష్‌రెడ్డి, రామ్మోహన్‌రావు, గణేష్‌బాబు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

• వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిచ్చిబాబు, నేతలు కృష్ణారెడ్డి, జుల్ఫికర్ అలీ, ఖాదర్‌బాషా, వెంకటేశ్వర్లు, సుధీర్‌బాబు, రఘు, రామచంద్రయ్య, ప్రకాష్‌రెడ్డి, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

• ఏపీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్యసాయి, బీసీఎస్సెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణయాదవ్, నేతలు ముజీర్, వసీమ్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

• సర్వోదయ కళాశాలలోని అంబేడ్కర్ వర్సిటీ స్టడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

• కొండాయపాళెం దళితవాడలోని మున్సిపల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏఎంఓ సుధీర్‌బాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు, వలంటీర్లు వినీత, రాశి పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: అంబేడ్కర్ చిరస్మరణీయుడని డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి కొనియాడారు. 33వ డివిజన్లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రైల్వే బోర్డు సభ్యుడు వెంకయ్య, కార్పొరేటర్ అవినాష్, నేతలు మేఘనాథ్‌సింగ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, తదితరులు పాల్గొన్నారు.

• పాతమిట్టపాళెంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్పొరేటర్ నాగార్జున పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శనను రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌస్, మూర్తి, నేతలు ఖాశిం, సుబ్బారావు, చలం, తదితరులు పాల్గొన్నారు.

• పడారుపల్లి దివ్యాంగుల కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి, మాజీ కార్పొరేటర్ పుల్లారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మల్లికార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

• రాజేంద్రనగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఏపీ అంబేడ్కర్ యువజన సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్పొరేటర్ రామకృష్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 48వ డివిజన్ ఇన్‌చార్జి సిద్ధిఖ్, సీపీఎం నేత చంద్రారెడ్డి, సంఘ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం, కృప, రాజు, సూర్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ కార్యాలయంలో..



నివాళులర్పిస్తున్న రూప్‌కుమార్‌యాదవ్



ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో..



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



విద్యుత్ భవన్‌లో..



అంబేడ్కర్ వర్సిటీ స్టడీ సెంటర్‌లో..



కొవ్వొత్తుల ప్రదర్శన

జగనన్నను మరోసారి సీఎం చేయాలి

• ఎమ్మెల్యే అనిల్‌కుమార్



సమస్యలను ఆరాతీస్తున్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని 51వ డివిజన్లో గల కపాడిపాళెం, తదితర ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి వివరించిన అనంతరం ఆయన మాట్లాడారు. హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాభివృద్ధికి సీఎం పాటుపడుతున్నారని కొనియాడారు. కార్పొరేటర్ సాహిత్య, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

నెల్లూరు (అర్బన్): కలెక్టర్ హరినారాయణన్‌ను నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కమిషనర్ వికాస్ మర్మట్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

అభినందనలు

నెల్లూరు(బారకాసు): కమిషనర్ వికాస్ మర్మట్‌ను కార్పొరేషన్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి అభినందనలను తెలియజేశారు.

బీటీఏ మాసపత్రిక ఆవిష్కరణ

నెల్లూరు (టౌన్): దర్గామిట్టలోని మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బహుజన ఉపాధ్యాయ మాస పత్రికను బీటీఏ వ్యవస్థాపకుడు రమణయ్య చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, అదనపు కార్యదర్శి ఆదినారాయణ, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మయ్య, రఘు, ఆడిట్ సెక్రటరీ మాల్యాద్రి, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, నేతలు తిరుపతయ్య, ప్రసాద్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరుడి కల్యాణోత్సవం నేడు

నెల్లూరు(బృందావనం): శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించనున్నామని మందిర కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తరలిరావాలని కోరారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(లీగల్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో స్పెషల్ పీపీ శైలజారెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలను తెలియజేశారు. బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి రోజారెడ్డి, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భగవద్రామానుజాచార్యులు అవతార మహోత్సవాలు

నెల్లూరు(బృందావనం): నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో భగవద్రామానుజాచార్యులు అవతార మహోత్సవాలను ఆదివారం నుంచి ఈ నెల 25 వరకు నిర్వహించనున్నామని ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శివకుమార్ ఆచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు తరలిరావాలని కోరారు.

ఆలయానికి నగదు విరాళం

నెల్లూరు (టౌన్): శ్రీకాళహస్తి సమీపంలోని కాళికామాత ఆలయానికి నగదును వేణుగోపాల్‌రెడ్డి విరాళంగా ప్రకటించారు. తన తండ్రి పూండ్ల వెంకరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఈ మొత్తాన్ని అందజేయనున్నామని ఆయన చెప్పారు. తన తల్లి వెంకటసుబ్బమ్మ చేతుల మీదుగా రూ.1.37 లక్షల చెక్కును పంపారు.

రక్తదానంతో ప్రాణదానం

నెల్లూరు(అర్బన్): రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ కన్వీనర్ అజయ్‌బాబు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎస్బీఐ టౌన్ బ్రాంచ్‌లో మెగా రక్తదాన, ఉచిత వైద్యశిబిరాలను శుక్రవారం నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్బీఐ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏజీఎంలు లక్ష్మి, రామచంద్రరావు, సాయినాథ్, చీఫ్ మేనేజర్ శ్రీనివాసులురెడ్డి, యూనియన్ నేతలు గిరిధర్, సనతకుమార్, సేవా అసోసియేషన్ సెక్రటరీ యశ్వంత్, డాక్టర్ రవి, మెడికల్ షాపు కన్వీనర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

• అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని జయభారత్ ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబు, ఆరెస్సెస్ విభాగ్ ప్రచారక్ నవీన్, ట్రస్ట్ కోశాధికారి సుధాకర్, జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ టీఏల కార్యవర్గ ఎన్నిక

నెల్లూరు(పొగతోట): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక టెక్నికల్ అసిస్టెంట్స్ (టీఏ) అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా మహేంద్ర, హరినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలో టీఏల అసోసియేషన్ జిల్లా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారిగా కృష్ణారావు, తదితరులు ఎన్నికయ్యారు.

సమస్యల పరిష్కారానికి వినతి

నెల్లూరు (టౌన్): అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ కోరారు. రైల్వేఫీడర్స్ రోడ్డులోని ఎస్టీయూ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకుడు నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి అశోక్‌బాబు, ఆదినారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాజమనోహర్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు అందరూ కలిసిరావాలి



నెల్లూరు సిటీ: సమాజ సేవ చేసేందుకు అందరూ కలిసి రావాలని బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన సమీపంలోని కాపు భవన్‌లో బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి 8వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువుర్ని సత్కరించారు. రిటైర్డ్ ఎస్పీ మధుసూదన్‌రావు, కార్పొరేటర్లు మాల్యాద్రి, సాయిసునీల్, మాజీ కార్పొరేటర్ మధు, నారాయణ, సంఘ కార్యదర్శులు సిద్ధూ, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ప్రారంభం

నెల్లూరు (అర్బన్): దర్గామిట్టలోని ఎల్‌ఐసీ డివిజనల్ కార్యాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆలిండియా ఇన్సురెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ డివిజనల్ కార్యదర్శి ప్రసాద్, నేతలు సుందర్‌బాబు, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): వీఆర్సీ సెంటర్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్ ప్రారంభించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు సాయికృష్ణ, నగర కార్యదర్శి యశ్వంత్, నేతలు సాయికృష్ణ, రాహుల్, బాలాజీ, సాయికుమార్, మనోజ్, తరుణ్, వినోద్, నవీన్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జగదీష్‌నగర్‌లోని ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 11 కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్‌లో మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని ఈస్ట్ – 2 సెక్షన్ ఏఈ ప్రసాద్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలాజీనగర్, బ్యాంక్ కాలనీ, లక్ష్మీనగర్, రామ్‌జీనగర్, తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

• నగరంలోని ఇరుగాళమ్మ సబ్‌స్టేషన్లో మరమ్మతు పనులను చేపట్టనున్న నేపథ్యంలో ఇరుగాళమ్మ సంఘం, పరమేశ్వరినగర్, మహేశ్వరినగర్, తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని వెస్ట్ – 2బీ ఏఈ గోపీ పేర్కొన్నారు.

చంద్రశేఖర్‌రెడ్డికి సత్కారం



నెల్లూరు (టౌన్): తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని నగరంలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. రాష్ట్ర నేత అన్వర్‌బాషా, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నేతలు సుబ్బయ్య, సురేష్, సయ్యద్ అలీ, కొండారెడ్డి పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమావేశం రేపు

నెల్లూరు(బృందావనం): ఆలిండియా సెంట్రల్ పారామిలటరీ ఫోర్సెస్ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాన్ని పురమందిరంలో ఆదివారం నిర్వహించనున్నామని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణస్వామి, పాల్ తెలిపారు. మాజీ సైనికులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. వివరాలకు 75697 84894, 94902 30271 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కరపత్రాల పంపిణీ

నెల్లూరు(బృందావనం): అంబేడ్కర్ జీవిత విశేషాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను నగరంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం పంపిణీ చేశారు. ఏ ట్రస్ట్ ఫర్ ఆల్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు రఘు, విజయ్, నరసింహారావు, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.